



భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం, ఫిబ్రవరి 01, 2026 పేజీలు : 08

# సిట్ నోటీసులపై ఏం చేద్దాం

## - నేతలు న్యాయవాదులతో కేసీఆర్ సమాలోచనలు


వివరాలు 2లో

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కేసులో సిట్ జారీ చేసిన నోటీసు లపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆ పార్టీ నేతలు, లాయ ర్లతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావులు నిన్నటి నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) విచారణ అంశంపై చర్చిస్తున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని ఎర్రవల్లిలో తాను ఉంటున్న ఇంటికే వచ్చి విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని ప్రత్యేక దర్యాప్తు బృందం తోసిపుచ్చిన విషయం తెలిసిందే.



వివరాలు 3లో



వివరాలు 3లో

జీహెచ్ఎంసీ కౌన్సిల్ చివరి మీటింగ్ మెగా బడ్జెట్‌కు ఆమోదం

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## రంగారెడ్డి



# సిట్ నోటీసులపై ఏం చేద్దాం - నేతలు న్యాయవాదులతో కేసీఆర్ సమాలోచనలు



**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆ పార్టీ నేతలు, లాయర్లతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావులు నిన్నటి నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. రేపటి సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) విచారణ అంశంపై చర్చిస్తున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని ఎర్రవల్లిలో తాను ఉంటున్న ఇంటికే వచ్చి విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని ప్రత్యేక దర్యాప్తు బృందం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. అక్కడకు రాలేమని చెబుతూ హైదరాబాద్ నగరంలోనే విచారణకు హాజరు కావాలని సిట్ స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణకు అందుబాటులో ఉండాలని నోటీసుల్లో పేర్కొంది. ఈసారి తప్పకుండా విచారణకు హాజరు కావాలని సిట్ స్పష్టం చేసింది. ఈ మేరకు (శుక్రవారం) రాత్రి 9.30 గంటల సమయంలో నందినగర్‌లో నోటీసు ప్రతిని అందించింది. ఈ నేపథ్యంలోనే విచారణకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలి అనే దానిపై పార్టీ నాయకులు, న్యాయవాదులతో కేసీఆర్ భేటీ అవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు : నోటీసులను నందినగర్‌లోని కేసీఆర్ నివాసం గోడకు సిట్ అతికించడంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆయన స్వయంగా తానుంటున్న నివాసం అడ్రస్‌తో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అతికించి పైశాచిక ఆనందాన్ని పొందడం దారుణమని అన్నారు. ఇది అహంకారం కాకపోతే మరింకేమిటి! అని కేటీఆర్ మండిపడ్డారు.పోలీసులకు ఎస్‌ఓపీపై అవగాహన ఉందా : 65 సంవత్సరాలు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలనేటువంటి నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్‌ఓపీ) మీద అవగాహన ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా సీఎం చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నింటినీ ఛేదిస్తామని ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని కేటీఆర్ తెలిపారు. సమయం వచ్చినప్పుడు ప్రజాక్షేత్రంలోనే వారికి బుద్ధి చెబుతారని తెలిపారు.కక్షతోనే నోటీసులు ఇచ్చారు : మరోవైపు కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చిన అంశంపై మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. కక్షతోనే కేసీఆర్?కు నోటీసులను ఇచ్చారని విమర్శించారు. ఎన్నికల అఫిడవిట్‌లో ఉన్న చిరునామాకే వెళ్లి నోటీసులు ఇచ్చామని పోలీసులు చేప్పారన్నారు. మరి హరీశ్‌రావు చిరునామా సిద్దిపేటలో ఉంటే హైదరాబాద్‌లో ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి అడ్రస్ కొడంగల్‌లో ఉంటే హైదరాబాద్‌లో నోటీసులు ఇచ్చారని గుర్తుచేశారు.ప్రశ్నావళి సిద్ధం : ఒకవేళ కేసీఆర్ విచారణకు హాజరైతే అడగాల్సిన ప్రశ్నావళిని సిట్ ఇప్పటికే సిద్ధం చేసుకున్నట్లుగా సమాచారం. ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు పునర్నియామకానికి సంబంధించిన నోట్ ఫైల్ ఆధారంగా ఆయన్ని ప్రశ్నించే అవకాశం ఉంది. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో విశ్రాంత అధికారిని ఇంటెలిజెన్స్ విభాగానికి ఓఎస్‌డీగా నియమించడంలోనే కుట్ర ఉందనే కోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది.

## కోఠి కాల్పుల ఘటన : కాచిగూడలో బండి వదిలి, పోలీసులను ఏమార్చి



**హైదరాబాద్** ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ నగరంలో కాల్పుల ఘటన కలకలం రేపింది. కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో ఎస్బీఐ ప్రధాన కార్యాలయం వద్ద ఇవాళ (శనివారం) ఉదయం ఈ ఘటన జరిగింది. ఓ వ్యక్తిపై తుపాకీతో కాల్పులు జరిపిన దుండగులు, అతడి నుంచి రూ.6 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు పరిశీలించారు. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. కాల్పుల ఘటనపై డీసీపీ శిల్పవల్లి, ఐజీ శ్రీనివాస్?లు ఆరా తీశారు.కోఠి ఎస్‌బీఐ వద్ద కాల్పుల ఘటన - దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్న పోలీసులు కోఠిలో కాల్పుల ఘటన కలకలం : (శనివారం) ఉదయం ఏడు గంటలకు ఏటీఎంలో డబ్బులను జమ చేసేందుకు రిషద్ అనే వ్యక్తి వచ్చాడు. ఈ క్రమంలోనే అతడిని దుండగులు వెంబడించి కాల్పులకు పాల్పడ్డారు. రిషద్ వద్ద ఉన్న రూ.6 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. ఘటనలో బాధితుడు రిషద్ కాలికి బుల్లెట్ గాయమైంది. దీంతో చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. బైక్?పై వచ్చిన ఇద్దరు దుండగులు కాల్పులు జరిపి డబ్బును ఎత్తుకెళ్లినట్లుగా వెల్లడించారు. బాధితుడు రిషద్‌ను నాంపల్లిలోని వస్త్ర వ్యాపారిగా గుర్తించారు.నిందితుల కోసం 5 బృందాలతో గాలింపు : ఘటనా స్థలంలో లభించిన సీసీటీవీ ఫుటేజీలను సుల్తాన్‌బజార్ పోలీసులు పరిశీలించారు. ఘటనా స్థలంలో లభించిన రెండు బుల్లెట్ షెల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. కోఠిలోని కాల్పుల ఘటనతో పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాల్పుల ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం ఇప్పటికే ప్రాథమిక వివరాలను సేకరించినట్లుగా వెల్లడించారు."ఉదయం 6.630 నుంచి దుగంటల మధ్య ఈ ఘటన జరిగినట్లుగా మాకు సమాచారం అందింది. కాల్పులు జరిగిన వెంటనే అప్రమత్తమయ్యాం. నిందితుల కోసం ఐదు బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నాం. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఈ విధంగా జరగడం దురదృష్టకరం. నిందితులు తప్పించుకోలేరు"- శిల్పవల్లి, డీసీపీపోలీసులను దారిమళ్లించేందుకు యత్నం : కాల్పుల వ్యవహారంలో పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. దొంగలను పట్టుకునేందుకు ఐదు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ఘటన జరిగిన అనంతరం పోలీసులను దారి మళ్లించేందుకు దుండగులు కోఠి నుంచి కాచిగూడ రైల్వే స్టేషన్‌లోకి వెళ్లినట్లు నటించి తిరిగి బయటకు వచ్చి ఆటో ఎక్కి సికింద్రాబాద్ వెళ్లినట్లుగా తెలిసింది. పోలీసులు ఆ ఆటోడ్రైవర్‌ను విచారించారు. నిందితులు తనకు రూ.60 ఇచ్చారని ఆటో డ్రైవర్ తెలిపాడు. వారి మాటల ఆధారంగా ఢిల్లీకి చెందిన వారిగా డ్రైవర్ చెప్పినట్లు పోలీసులు తెలిపారు. కాల్పులకు పాల్పడే ముందు దుండగులు బస్?స్టాప్?లో ఫోన్?లో మాట్లాడారు. ఆ నెట్?వర్క్ ఆధారంగా గాలింపు వేగవంతం చేశారు.

# ఏ సమస్యలు లేవు - అయినా ఇంటర్ చదువుతున్న పిల్లలతో కలిసి సూసైడ్ చేసుకున్న సాఫ్ట్‌వేర్ టీమ్‌లీడర్





"పిల్లలకు పరీక్షలు ఉన్నాయని హాస్టల్లో దింపేసింది. పరీక్షలు అయిపోయాక నిన్న పొద్దున్నే వచ్చింది. రాత్రి ఆఫీస్‌కు పోయింది. తన భర్త దుబాయిలో ఉంటాడు. ఆమెకు ఎవరితో గొడవలు లేవు. మా కొడుకు, కోడలు కూడా అందరం మంచిగా ఉంటాం, కలిసిమెలిసి ఉంటాం. నా కూతురికి ఏలాంటి బాధలు లేదు. తన కింద 15 మంది ఉద్యోగులు ఉంటారు. పిల్లలు ఇద్దరు ఇంటర్ చదువుతున్నారు. వారికి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవు." - పుష్పలత, మృతురాలి తల్లిగుడ్స్ రైలు కింద పడి ముగ్గురు ఆత్మహత్య : శుక్రవారం అర్ధరాత్రి దాటాక శనివారం అర్ధరాత్రి తల్లీబిడ్డలు ముగ్గురూ చర్లపల్లి-ఘట్‌కేసర్ మధ్య రైల్వే ట్రాక్‌పై గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. ఇది గమనించిన లోకోపైలెట్ ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు ట్రైన్ కింద పడి చనిపోయారని చర్లపల్లి రైల్వే అధికారులకు వాకీటాకీ ద్వారా సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మూడు మృతదేహాలను గుర్తించారు. వారి వద్ద ఎలాంటి ప్రయాణ టికెట్లు, ఇతర ఆధారాలేవీ లభ్యం కాలేదు. ఆ తర్వాత చెంగిచర్లకు చెందిన తల్లి విజయరెడ్డి, కుమార్తె చేతనరెడ్డి, కుమారుడు విశాల్‌రెడ్డిగా గుర్తించారు. మృతురాలి సోదరుడు చిరంజీవికి సమాచారం అందించారు. ముగ్గురు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారుఎలాంటి గొడవలు, ఆర్థిక ఇబ్బందులు లేవు : విజయరెడ్డికి 75వేలకు పైగా, ఆమె భర్త సురేందర్‌రెడ్డికి లక్షకు పైగా జీతం వస్తుంది. నగరంలో రెండు ఫ్లాట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఆమె ఉండేది సొంతింటిలోనే, ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. భార్యాభర్తల మధ్య ఎలాంటి గొడవలు లేవు. ఆనందంగా సాగిపోతున్న జీవితాల్లో ఈ అనుకోని ఘటన ఎలా జరిగిందో తెలిట్లేదంటూ మృతురాలి తల్లి పుష్పలత బోరున విలపించారు."మధ్యరాత్రి ముగ్గురు వ్యక్తులు ఆత్మహత్య చేసుకున్నారని సమాచారం వచ్చింది. అనంతరం మేము ఘటనస్థలికి వెళ్లి చూడగా అక్కడ తల్లి, కూతురు, కుమారుడు ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. ఎలా చనిపోయారన్న కారణాలు అయితే తెలియదు. ఆమె సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తుంది. పిల్లలు ఇంటర్ చదువుతున్నారు. చనిపోవడానికి కారణాలు ఏంటనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాం. భర్త దుబాయిలో జాబ్ చేస్తున్నాడు." - సాయి ఈశ్వర్, రైల్వే జీఆర్పీ ఇన్‌స్పెక్టర్

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక





# ముగిసిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ చివరి మీటింగ్ మెగా బడ్జెట్‌కు ఆమోదం



**హైదరాబాద్, జనవరి 31:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్య ంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది.బడ్జెట్ వివరాలు:జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లుజీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లుజీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లు కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లువిలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లునా బాధ్యత మరువను: మేయర్‌మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు

# పురపోరులో 'రియల్' గురి – ఛైర్మన్ పదవులపై కన్ను




**వికారాబాద్ జిల్లా** పురపాలిక ఎన్నికలు సమీపించిన వేళ వికారాబాద్ జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీలకే కాకుండా స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) వ్యాపారుల పాత్ర మరింత కీలకంగా మారిందని తెలుస్తోంది. తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ పురపాలికల్లో మొత్తం వందకు పైగా వార్డులు ఉండగా, వాటిలో 30 నుంచి 40 వార్డుల్లో స్థిరాస్తి వ్యాపారుల ప్రభావం స్పష్టంగా కనిపించనుంది. నేరుగా బరిలోకి దిగడం, లేదా అనుచరులను రంగంలోకి దించడం ద్వారా ఎన్నికల ఫలితాలను తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం.ఛైర్మన్ పదవులపై కన్ను : ఎన్నికల్లో నేరుగా పోటీ చేసి గెలవకపోయినా, రిజర్వేషన్ విధానం ప్రకారం ఛైర్మన్ పదవులు దక్కించుకోవచ్చన్న లెక్కలతో చాలామంది వ్యాపారులు ముందడుగు వేస్తున్నారు. వార్డుల ఫలితాల ఆధారంగా బలమైన కౌన్సిలర్ల మద్దతు సాధిస్తే, తర్వాత ఛైర్మన్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించవచ్చన్నది వారి వ్యూహం. అందుకే ఇప్పటి నుంచే అన్ని విధాలా సిద్ధమవుతూ రాజకీయ సమీకరణాలను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు.తాండూరులో హడావుడి : తాండూరులో ఒక ప్రముఖ స్థిరాస్తి వ్యాపారి ఎన్నికల గోదాలోకి దిగకముందే తన వ్యూహాన్ని అమలు చేశారు. పోటీ చేయనున్న వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి, స్థానిక సమస్యలపై చర్చించారు. ఓటు బ్యాంకు ఉన్న నాయకులను గుర్తించి వారికి తాయిలాలు ముట్టజెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఇదే పట్టణంలో ప్రధాన పార్టీ అభ్యర్థికి దీటుగా మరో పార్టీ నుంచి స్థిరాస్తి వ్యాపారి బరిలోకి దిగుతున్నారని సమాచారం. దీంతో తాండూరులో పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది.వికారాబాద్‌లో ఖర్చుల భారం : వికారాబాద్ పట్టణంలో కొన్ని వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చులను స్థిరాస్తి వ్యాపారులు భరిస్తున్నారన్న ప్రచారం జోరుగా వినిపిస్తోంది. ప్రచారం, సభలు, వాహనాలు, కార్యకర్తల నిర్వహణ వంటి అంశాలకు భారీగా ఖర్చు అవుతుండటంతో అభ్యర్థులు వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తోంది. దీని ద్వారా వ్యాపారులు భవిష్యత్తులో పురపాలిక నిర్ణయాల్లో తమ మాట చెల్లుబాటు అయ్యేలా చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.కొడంగల్, పరిగిల్లోనూ అదే దృశ్యం : కొడంగల్, పరిగి పురపాలికల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. కొన్నిచోట్ల వ్యాపారులు స్వయంగా పోటీ చేస్తుండగా, మరికొన్నిచోట్ల అనుచరులను బరిలోకి దింపుతున్నారు. స్థానిక రాజకీయ నాయకులతో పొత్తులు పెట్టుకుని, గెలుపు కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ పరిణామాలు పురపాలిక రాజకీయాలపై స్థిరాస్తి రంగం ఎంత ప్రభావం చూపుతోందో సూచిస్తున్నాయిహైదరాబాద్‌తో బలమైన అనుసంధానం : వికారాబాద్ జిల్లా పురపాలికలకు హైదరాబాద్‌తో ఉన్న అనుసంధానం స్థిరాస్తి వ్యాపారుల రాజకీయ ఆసక్తికి ప్రధాన కారణంగా మారింది. హైదరాబాద్ నుంచి 78 నుంచి 119 కిలోమీటర్ల దూరంలోనే ఈ పట్టణాలు ఉన్నాయి. రాజధాని పరిసరాల్లో ఎకరం భూమి ధర రూ.100 కోట్లకు పైగా పలుకుతుండగా, ఈ పురపాలికల సమీపంలోని భూములు రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు మాత్రమే ఉన్నాయి. ఈ ధరల తేడానే పెట్టుబడిదారులను ఇక్కడికి ఆకర్షిస్తోంది. హైదరాబాద్ వ్యాపారులు స్థానికులతో కలిసి భూములు కొనుగోలు చేసి, వెంచర్లు అభివృద్ధి చేసి భారీ లాభాలు పొందుతున్నారు.అనుచరుల గెలుపే లక్ష్యం : కొందరు స్థిరాస్తి వ్యాపారులు నేరుగా ఎన్నికల్లో పోటీ చేయకుండా, వెనకుండి తంతు నడుపుతున్నారు. తమకు నమ్మకమైన అనుచరులను బరిలోకి దింపి, అవసరమైన ఆర్థిక వనరులను సమకూరుస్తున్నారు. అనుచరులు గెలిచిన తర్వాత కీలక సందర్భాల్లో ఛైర్మన్ అభ్యర్థికి మద్దతు ఇచ్చి, భవిష్యత్తులో పురపాలిక ద్వారా లాభాలు పొందాలన్నది వారి ఆలోచన.రాజకీయాలపై వ్యాపార ముద్ర : మొత్తంగా చూస్తే, వికారాబాద్ జిల్లా పురపాలిక ఎన్నికల్లో స్థిరాస్తి వ్యాపారుల ప్రభావం ఈసారి మరింత పెరిగింది. రాజకీయాలు, వ్యాపారం ఒకదానితో ఒకటి ముడిపడుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా, భవిష్యత్తులో పురపాలికల పాలనపై స్థిరాస్తి రంగం ఎంత ప్రభావం చూపుతుందన్నది మాత్రం ఆసక్తికరంగా మారింది.

# హైదరాబాద్‌లో మరో కొత్త షాపింగ్ మాల్.. రెండు సినిమా థియేటర్లు..




**హైదరాబాద్, జనవరి 31:** భాగ్యనగరంలో వాహనం పార్క్ చేయాలంటే చాలు.. అదో పెద్ద యుద్ధంలా అనిపిస్తుంది. ఎక్కడ పార్క్ చేద్దామన్నా స్థలం ఉండదు. ముఖ్యంగా నాంపల్లి వంటి రద్దీ ప్రాంతాల్లో ఖాళీ జాగా కోసం వెతకడం తలకు మించిన భారంగా ఉంటుంది. నాంపల్లి దగ్గర ఇటు మెట్రో, అటు రైల్వే స్టేషన్ ఉండటంతో ఎప్పుడూ రద్దీ నెలకొంటుంది. అయితే నగరవాసుల ఈ కష్టాలకు చెక్ పెడుతూ.. నాంపల్లి జంక్షన్ వద్ద దేశంలోనే మొట్టమొదటి సారిగా పూర్తిస్థాయి ఆటోమేటెడ్ పార్కింగ్ కేంద్రాన్ని శనివారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మనుషుల ప్రమేయం లేకుండా.. కేవలం మెషిన్ల సాయంతో నడిచే ఈ పార్కింగ్ సౌకర్యం ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ పార్కింగ్ సెంటర్ ప్రత్యేకత ఏమిటంటే.. ఇక్కడ మనం కారు ఆపడానికి కష్టపడాల్సిన అవసరం లేదు. డ్రైవర్లు తమ కారును లోపల ఉండే ఒక పెద్ద టేబుల్ మీద ఆపి.. ఇంజిన్ ఆఫ్ చేసి దిగిపోవాలి. ఆ తర్వాత ఒక కార్డును స్వైప్ చేస్తే చాలు.. రోబోటిక్ సిస్టమ్ ఆ కారును లిఫ్ట్ సాయంతో పైకి తీసుకెళ్లి ఖాళీగా ఉన్న చోట భద్రపరుస్తుంది. మళ్ళీ మనం వెళ్లేటప్పుడు కార్డు వాడితే.. నిమిషాల్లో మన కారు మన ముందుకు వస్తుంది. దీనికోసం జర్మనీకి చెందిన అత్యాధునిక టెక్నాలజీని వాడారు. ఈ పార్కింగ్‌కు హైదరాబాద్ మెట్రో రైల్ 2 వేల చదరపు గజాల స్థలం ఇచ్చింది. దీనిలో సుమారు రూ.102 కోట్ల వ్యయంతో నోవమ్ సంస్థ ఈ పార్కింగ్ సౌకర్యాన్ని నిర్మించింది.ఈ ప్రాజెక్టు కోసం మెట్రో రైల్.. నోవమ్ సంస్థతో 50 ఏళ్ల పాటు కొనసాగేలా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పార్కింగ్‌లో మొత్తం 15 అంతస్తులు ఉండగా.. 10 అంతస్తులు మాత్రం కేవలం పార్కింగ్ కోసమే కేటాయించారు. ఇక మిగిలిన 5 అంతస్తుల్లో షాపింగ్ మాల్స్, వినోదానికి సంబంధించి వివిధ రకాల కార్యక్రమాలు ఉంటాయి. ఇందులో రెండు సినిమా థియేటర్లు కూడా ఉన్నాయి. పార్కింగ్ కోసం వచ్చిన వారు ఎంచక్కా షాపింగ్ చేసుకుంటూ.. సినిమాలు కూడా చూసే వెసులుబాటు ఉంది.ఈ పార్కింగ్ స్థలంలో మొత్తం 200 కార్లు, 200 బైకులు పార్క్ చేసే అవకాశం ఉంటుంది. ఇక అన్నింటికంటే పై అంతస్థులో హైదరాబాద్ నగర అందాలను వీక్షించడానికి ప్రత్యేకంగా వ్యూయింగ్ డెక్ ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దీనిని సిద్ధం చేశారు. నాంపల్లిలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సౌకర్యం.. ఢిల్లీ, ముంబై వంటి నగరాల్లో ఉన్న వాటి కంటే కూడా మెరుగైనదని అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ వేదికపై అసదుద్దీన్ ఒవైసీ, మేయర్ విజయలక్ష్మి వంటి ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సరికొత్త వ్యవస్థ వల్ల నాంపల్లి ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు చాలా వరకు తగ్గుతాయని నగరవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక




మేడ్చల్ మల్కాజ్ గిరి



# జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో శానిటేషన్ కార్మికుల పిల్లలకు ఐఐటీ హైదరాబాద్ పర్యటన

**-- ఆద్యాశీతం ఉత్సాహంగా సాగిన పర్యటన**
**-- ఐఐటీ క్యాంపస్ జీవితం, ఇంజనీరింగ్, సైన్స్ విభాగాల గురించి తెలుసుకున్న విద్యార్థులు**



**హైదరాబాద్, జనవరి 31, 2026:** స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ (2.0)లో భాగంగా జీహెచ్ఎంసీ శనివారం పారిశుద్ధ్య కార్మికుల పిల్లలతో ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ ఎక్స్పోజర్ విజిట్ ప్రత్యేక కార్యక్రమంను నిర్వహించింది. గ్రేటర్ హైదరాబాద్ నగర సానిటేషన్ కార్మికుల పిల్లలకు ఉన్నత విద్యపై అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తు అవకాశాలను చూపించేందుకు ఐఐటీ హైదరాబాద్‌కు పర్యటన ఏర్పాటు చేసింది. "సిటీ వీధుల నుంచి ఐఐటీ కలల దాకా" పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నగర పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల పిల్లలకు ఉన్నత విద్యపై నమ్మకం కల్పించడం, సామాజిక-ఆర్థిక అడ్డంకులను అధిగమించేలా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ పర్యటన జరిగింది. విద్యార్థులకు క్యాంపస్ జీవితం, ఇంజినీరింగ్, సైన్స్ విభాగాల పరిచయం, ఐఐటీ ప్రవేశం పై వివరాలు అందించారు. 'ప్రయాస్' ఆధ్వర్యంలో మోటివేషనల్ ఇంటరాక్షన్‌తో ప్రారంభమైన కార్యక్రమంలో విద్యార్థులు అకడమిక్ భవనాలు, లైబ్రరీ (నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్), స్పోర్ట్స్, కల్చరల్ కాంప్లెక్స్‌ను సందర్శించారు. క్యాంపస్ మెస్‌లో భోజనం చేసి విద్యార్థులు అక్కడి వాతావరణాన్ని స్వయంగా రోజు చివర్లో లెక్చర్ హాల్ కాంప్లెక్స్‌లో ఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులు కలిసి స్వీయ విశ్వాసం, కెరీర్ ప్లానింగ్, కష్టాలను అధిగమించే మార్గాలపై చర్చించారు. ఎల్‌బీ నగర్, హెడ్ ఆఫీస్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, సిరిలింగంపల్లి, చార్మినార్ జోన్ల నుంచి విద్యార్థులను తీసుకురావడానికి ఆరు వాహనాలు ఏర్పాటు చేశారు. బ్రేక్ ఫాస్ట్, భోజన పర్యవేక్షణను అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఐఐటీ హైదరాద్ అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రతి జీహెచ్ఎంసీ సర్కిల్ నుంచి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి, నోడల్ అధికారుల సమన్వయంతో కార్యక్రమం సజావుగా సాగింది. జీహెచ్ఎంసీ అధికారులు మాట్లాడుతూ, నగర అభివృద్ధిలో భాగస్వామ్యాన్ని పెంచుతూ, సానిటేషన్ కార్మికుల కృషిని గుర్తించి, వారి పిల్లల భవిష్యత్తు ు పెట్టుబడి పెట్టడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పిఆర్ఓ, జీహెచ్ఎంసి ద్వారా జారీ చేయడమైనది.

# ఘనంగా విజ్ఞానజ్యోతి జూనియర్ కాలేజీ మొదటి వార్షికోత్సవం





**హైదరాబాద్:** విజ్ఞాన జ్యోతి జూనియర్ కాలేజీ తన విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్న నేపథ్యంలో మొదటి వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ఈ ప్రారంభ వేడుకలు సంస్థ యొక్క అకాడెమిక్ శ్రేష్ఠత, సమగ్ర అభివృద్ధి మరియు విలువల ఆధారిత విద్యపై ఉన్న నిబద్ధతను ప్రతిబింబించాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా శ్రీమతి శ్రీజన గుమ్మల్ల, ఐఏఎస్ హాజరయ్యారు. వారితో పాటు నిర్వాహక సభ్యులు, సీనియర్ అధ్యాపకులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రోగ్రామ్‌లో సంగీతం, నృత్యం, నాటకం మరియు థీమాటిక్ ప్రెజెంటేషన్లతో కూడిన రంగురంగుల సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. ఇవి విద్యార్థుల ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత మరియు బృంద స్ఫూర్తిని హైలైట్ చేశాయి. ప్రతి ప్రదర్శన జాగ్రత్తగా సిద్ధం చేయబడి, బలమైన మార్గదర్శనంతో ఉండటం కాలేజీ యొక్క సమతుల్య వ్యక్తులను పెంపొందించే దృష్టిని విజయాలు సాధించిన మెరిట్ విద్యార్థులను గుర్తించి, పురస్కారాలు అందజేశారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ, శ్రీమతి శ్రీజన గుమ్మల్ల, ఐఏఎస్ విద్య బాధ్యతాయుతమైన, భవిష్యత్తుకు సిద్ధమైన పౌరులను రూపొందించడంలో ఉన్న ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "ఈ జూనియర్ కాలేజీ వార్షికోత్సవం కేవలం ప్రతిభ మరియు విజయాల సంబరం మాత్రమే కాదు, మనకు, మన కుటుంబాలకు, సమాజానికి మరియు దేశానికి చేసే ఒక హామీ. జీవితంలో ఈ బ్రిడ్జ్ దశలో తీసుకునే ప్రతి నిర్ణయం మన భవిష్యత్తును మంచిగా లేదా చెడుగా రూపొందిస్తుంది. పోటీ ప్రపంచంలో అకాడెమిక్ విజయంతో పాటు చరిత్ర, ఆసక్తి మరియు స్థిరత్వం కూడా అంతే ముఖ్యం. ఒకరికొకరు బలంగా ఉండండి, సరైన మార్గాన్ని ఎంచుకోండి, మీ విలువల పట్ల దృఢంగా నిలబడండి. అలా చేస్తే ఈ సంస్థ మిమ్మల్ని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్ది, ఒకరోజు వేలాది మందిని ప్రేరేపించేలా చేస్తుంది" అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీ విజ్ఞాన జ్యోతి సాధారణ కార్యదర్శి శ్రీ దుర్గా ప్రసాద్ కోడే సంస్థ ప్రయాణంపై మరియు దాని మొదటి పెద్ద మైలురాయిపై గర్వం వ్యక్తం చేశారు. "ఈ జూనియర్ కాలేజీ వార్షికోత్సవం అనిశ్చితులు, సవాళ్ల మధ్య ప్రారంభమైన సంస్థకు గర్వకారణమైన మైలురాయి. శిఖరాలకు చేరడం ముఖ్యమే కానీ, సంవత్సరానికి సంవత్సరం శ్రేష్ఠతను కొనసాగించడానికి మరింత గొప్ప అంకితభావం అవసరం. మా వ్యక్తిగత, అభిరుచి ఆధారిత బోధనా విధానం వల్ల విద్యార్థులు నేర్చుకోవడాన్ని ఇష్టపడతారు, విసిగిపోరు. అదే సమయంలో, డిజిటల్ అడిక్షన్ మరియు మాదకద్రవ్యాలు – ఈ రోజుల యువతకు రెండు నిశ్శబ్ద బెదిరింపుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. శిస్తు, ఐక్యత మరియు ఈరోజు జరుపుకుంటున్న ఉత్సాహంతో, మా విద్యార్థులు ఉత్తములని నిరూపిస్తారని నమ్మకంగా ఉంది" అని ఆయన అన్నారు. మొదటి వార్షికోత్సవ వేడుకలు ప్రేరణాత్మకంగా ముగిశాయి. ప్రీ-యూనివర్సిటీ విద్యలో శ్రేష్ఠతపై, ఆత్మవిశ్వాసం, సామర్థ్యం మరియు బాధ్యతాయుత విద్యార్థులను పెంపొందించే విజ్ఞాన జ్యోతి జూనియర్ కాలేజీ యొక్క నిబద్ధతను ఇది మరింత బలపరిచింది.

# కాపాడ'కుంట' వదిలేశారు - కొండాపూర్‌లో కబ్జా కోరల్లో రూ.200 కోట్ల జంగం కుంట

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ప్రధాన రహదారి పక్కనే ఉన్న జంగం కుంట ఆక్రమణకు గురైంది. ఈ ప్రాంతమంతా తమదే అంటూ స్థానిక నేత కుంటను మట్టి, బండరాళ్లతో నింపేశారు. దాదాపు మూడెకరాల భూమిని లేఅవుట్‌గా మార్చుతుంటే జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. ముడుపులు తీసుకుని చోద్యం చూస్తున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఓవైపు హైడ్రా అధికారులు చెరువులోని బంగ్లాలు, వ్యాపార కేంద్రాలు, నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్లను ధ్వంసం చేస్తుంటే, మరోవైపు మాత్రం బయటపడకుండా అక్రమణదారు జంగం కుంటను దర్జాగా చదును చేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. బహిరంగ మార్కెట్?లో ఈ భూముల విలువ రూ.200 కోట్లకు పైగా ఉంటుంది. 2010 నుంచి పరంపర : శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ సర్వే నంబర్? 134లో జంగంమోని (జంగం)కుంట ఉంది. దీని విస్తీర్ణం 2 ఎకరాల 35 గుంటలు. ఈ కట్టను తొలగించేందుకు 2010లో అప్పటి స్థానిక నేత విఫలయత్నం చేశారు. అయితే స్థానికులు అడ్డుపడటంతో ఆ ప్రయత్నాన్ని ఆపగలిగారు. 2013లో గ్రామస్థులు లోకాయుక్తలో ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. ఈ ప్రాంతాన్ని 2022, 2023లో పూర్తిగా మట్టితో పూడ్చారు. పండగ సెలవుల్లో మట్టి, బండరాళ్లతో 3 ఎకరాల కుంటను మైదానంలా రూపొందించారు. మసీద్ ?బండ గ్రామస్థులు తిరగబడటంతో మళ్లీ పనులు నిలిచిపోయాయి. అయితే వారం కిందట ఇదే కుంటలోకి మళ్లీ జేసీబీలు ప్రవేశించాయి. రేయింబవళ్లు చదును చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని లేఅవుట్‌గా మార్చారు. ఆనవాళ్లను చెరిపేసి : పూర్వం ఈ కుంట నుంచి పొలాలకు నీరు మళ్లించడటంతో పంటలకు ఎంతో సదుపాయంగా ఉండేదని స్థానికులు తెలిపారు. అయితే అక్రమార్కుల దుశ్చర్యల వల్ల 10 నుంచి 15 అడుగుల లోతు ఉండే బండరాళ్లతో జలవనరు ఆనవాళ్లను చెరిపేశారని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూడ్చివేత ఆధారాలను ఎమ్మార్వోకు పంపినా, చర్యలు తీసుకోలేది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కన్నెత్తి చూడట్లేదంటూ ఆవేదన : ఈ ప్రాంతంలో పదహారేళ్ల క్రితం నుంచీ బల్దియా, రెవెన్యూ అధికారులు చెరువు కట్టను పునరుద్ధరించలేదని స్థానికులు చెబుతున్నారు. కుంటలకు కంచె ఏర్పాటు చేయలేదంటున్నారు. తటాకంలో నింపిన వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకోలేదని చెబుతున్నారు. ఇప్పటికీ జీహెచ్ఎంసీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడట్లేదంటే వారి తీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని మండిపడుతున్నారు. అయితే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చంద్రారెడ్డి కబ్జా ఆధారాలను సేకరిస్తున్నామని, ఫొటోలు, వీడియోలు వచ్చాక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఏళ్ల తరబడి జంగం కుంట సంరక్షణకు చేస్తోన్న ప్రయత్నాలు ఫలించకపోవడంతో తాజాగా స్థానిక సీపీఎం నేత శోభన్ ఇటీవల హైడ్రాకు ఫిర్యాదు చేశారు. మేళ్లచెరువు రక్షణకు నడుం బిగించిన హైడ్రా : సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మేళ్లచెరువు రక్షణకు హైడ్రా నడుం బిగించింది. శుక్రవారం తెల్లవారుజామునే పోలీసులతో కలిసి ప్రత్యేక బృందాలు చెరువు సరిహద్దులను గుర్తించాయి. కంచె వేసేందుకు ఏర్పాట్లు చేశారు. గతంలో కొందరు ఎఫ్‌టీఎల్ పరిధిలో మట్టిని పోసి చెరువును ఆక్రమించే ప్రయత్నం చేశారు. సమస్యను గ్రామస్థులు హైడ్రా దృష్టికి తీసుకువచ్చారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంబంధిత వ్యక్తులను హెచ్చరించినా తీరు మారలేదు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా చర్యలకు ఉపక్రమించింది. కొల్లూరు పోలీసులు, హైడ్రా ప్రత్యేక విభాగం బందోబస్తు నిర్వహించింది.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# మేడారం తిరుగు ప్రయాణంలో భక్తుల అవస్థలు - బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూపులు



**ములుగు :** మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో భక్తులు నానా అవస్థలు పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్నారని ఆందోళన చెందుతున్నారు. దర్శనం సాఫీగా జరిగినా, తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని భక్తులు వాపోతున్నారు. గంటల కొద్దీ బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సులు కిలోమీటర్ల మేర నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో మేడారం నుంచి వెళ్లే బస్సులను మేడారం-నార్లాపూర్-పస్రా మీదుగా దారి మళ్లిస్తున్నారు. నానా అవస్థలు పడ్డ మహిళలు, వృద్ధులు : ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతరకు వచ్చిన భక్తులు తిరుగు ప్రయాణంలో ఇక్కట్లను ఎదుర్కొన్నారు. తాడ్వాయి మండల కేంద్రం నుంచి గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామానికి 15 కి.మీ మేర బస్సుల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మేడారం ఆర్టీసీ బస్టాండ్?లో రాత్రి నుంచి సరైన సమయానికి బస్సులు రాకపోవడంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. రాత్రి నుంచి ఉదయం వరకు బస్సులు రాకపోవడంతో వృద్ధులు, చిన్నారులు, మహిళలు నానా అవస్థలు పడ్డామని వాపోయారు. చలికి వణుకుతూ నిద్రించాల్సిన పరిస్థితి తలెత్తిందని అన్నారు. 5 లక్షలకు పైగా భక్తులు మేడారం ఆర్టీసీ బస్టాండ్?లో మంచినీళ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డామన్నారు.బస్సులపై దాడికి దిగిన భక్తులు : మేడారం తిరుగు ప్రయాణంలో సరిపడా ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడారం బస్టాండ్?లో బస్సులపై దాడి చేశారు. మేడారం నుంచి తాడ్వాయి వరకు గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్ జామ్ నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. మేడారం నుంచి వెళ్లే బస్సులను దారి మళ్లించారు. మేడారం- నార్లాపూర్- పస్రా మీదుగా వాహనాలను మళ్లించారు. మేడారం బస్టాండ్?లో బస్సుల కోసం భక్తులు ఎదురుచూస్తున్నారు.వెళ్తున్న వారికీ తప్పని ట్రాఫిక్ చిక్కులు : మేడారం మహా జాతరకు వెళ్తున్న భక్తులకూ ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. సమ్మక్క-సారలమ్మ గద్దెలకు చేరడంతో భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు భారీ ఎత్తున తరలివస్తున్నారు. పోలీసులు వన్‌వే రూట్ ఏర్పాటు చేసినప్పటికీ ఆర్టీసీ బస్సులు వెళ్లే తాడ్వాయి, మేడారం మార్గం లో రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడి గంటల తరబడి కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. అంచనాలకు మించి భారీగా భక్తులు వస్తున్నారు. శనివారం రాత్రి తల్లులు తిరిగి వన ప్రవేశం చేయకముందే దర్శనం చేసుకోవాలని భక్తులు తరలివస్తున్నారు. దీంతో రద్దీ నెలకొంటోంది."చిన్న పిల్లలతో సహా ఇక్కడ ఉన్నాం. దర్శనం చేసుకున్నాక బస్సులు రాకపోవడంతో రాత్రంతా ఇక్కడే ఉండాల్సి వచ్చింది. నిద్రలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాం. బస్సుల కోసం చూస్తుంటే ఒక్కటీ రాలేదు. అటుపొమ్మని, ఇటు పొమ్మని చెబుతున్నారు."-భక్తులుతుది దశకు చేరుకున్న సమ్మక్క సారలమ్మ జాతర : సమ్మక్క సారలమ్మ జాతర చివరి ఘట్టానికి చేరుకుంది. ఇవాళ తల్లుల వనప్రవేశంతో వన జాతర ముగియనుంది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులు అమ్మవార్లకు సంప్రదాయ పూజలను నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 7 గంటల సమయంలో దేవతల వన ప్రవేశం కార్యక్రమం ఆరంభమవుతుంది. సమ్మక్క తల్లిని చిలుకలగుట్టకు, సారలమ్మను కన్నెపల్లి ఆలయానికి, పగిడిద్దరాజును మహబూబాబాద్ జిల్లాలోని గంగారం మండలం పూనుగొండ్లకు, గోవిందరాజులను ఏటూరినాగారం మండలం కొండాయ్ గ్రామానికి పూజారులు ఊరేగింపుగా తీసుకువెళ్తారు.దేవతల వనప్రవేశంతో మేడారం జాతర ముగుస్తుంది. మేడారం ఇంకా భక్తులతో కిటికిటలాడుతోంది. మహా జాతర ముగుస్తున్న తరుణంలో లక్షలాదిగా మంది భక్తులు తరలివస్తున్నారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలను ఆచరించి వన దేవతలకు నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించుకున్నారు. సమ్మక్క సారలమ్మలకు చీర, ఒడిబియ్యం, సారె, పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు.

# ప్రియుడి భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించిన మహిళ..

**నల్గొండ జిల్లా**లో దారుణం జరిగింది. వివాహేతర సంబంధం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. తమ వివాహేతర సంబంధానికి ప్రియుడి భార్య అడ్డు వస్తుందని భావించిన ఓ మహిళ.. ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెతోనే ఉన్న ఐదు నెలల చిన్నారి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ప్రియుడి భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించిన మహిళవివాహేతర సంబంధానికి అడ్డొస్తోందని దారుణంవివాహేతర సంబంధాలు పచ్చని కాపురాలులో చిచ్చురేపుతున్నాయి. ఈ మధ్య ఇలాంటి ఘటనలు ఎక్కువైపోతున్నాయి. పెళ్లై పిల్లలు ఉన్నా.. పరాయి వ్యక్తుల మోజులో పడి దారుణాలకు పాల్పడుతున్నారు. విచక్షణ కోల్పోయి హత్యలకు తెగబడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులను కోల్పోయి పిల్లలు అనాథలుగా మారుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటన నల్గొండ జిల్లా నాంపల్లి మండలం కేతేపల్లిలో జరిగింది. తన మధ్య సంబంధానికి అడ్డొస్తోందని ఓ మహిళ.. ప్రియుడి భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అంతేకాకుండా 5 నెలల చిన్నారికి కూడా తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తోంది.అసలేం జరిగిందంటే?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కేతెపల్లికి చెందిన నగేష్, మమతలు భార్యాభర్తలు. నగేశ్కు సుజాత అనే మహిళలతో వివాహేతర సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం మమతకు తెలిసి ఇంట్లో గొడవలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో తమ మధ్య సంబంధానికి నగేశ్ భార్య అడ్డుగా ఉందని సుజాత భావించింది. దీంతో మమత అడ్డు తొలగించుకోవాలని నగేశ్, సుజాత పథకం వేశారు. ఈ క్రమంలోనే ప్లాన్ అమలు చేసేందుకు నిర్ణయించుకున్నారు.కాగా, శనివారం (జనవరి 31) సుజాత ఉక్రోషంతో మమత ఇంటికి వచ్చింది. చిన్నారితో ఉన్న మమతపై దాడికి పాల్పడింది. అనంతరం తన వెంట తెచ్చుకున్న పెట్రోల్.. తల్లీబిడ్డలపై పోసి నిప్పంటించింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి.. మంటలతో శరీరం కాలిపోతుంటే కాపాడాలంటూ మమత కేకలు వేసింది. మంటలు 5 నెలల చిన్నారికి కూడా అంటుకోవడంతో తీవ్రగాయాలయ్యాయి. అయితే మమత కేకలు విన్న చుట్టుపక్కల వాళ్లు వచ్చి మంటలు ఆర్పడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో మమత అక్కడికక్కడే మృతిచెందగా.. తీవ్రగాయాలైన చిన్నారిని ఆసుత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఘటనతో స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.ఇటీవల కూడా ఇలాంటి దారుణ ఘటన జరిగింది. గుంటూరు జిల్లాలో ప్రియుడితో కలిసి భార్య భర్తను

## జనగాం




# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కీలక పరిణామం..






తెలంగాణ మున్సిపల్ ఎన్నికల బరిలో అమరవీరుడు కల్నల్ సంతోశ్ బాబు తల్లి బిక్కుమళ్ల మంజుల ఉపేందర్.. సూర్యాపేట 44వ వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కేసీఆర్ పాలన, స్థానిక ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి నాయకత్వంలో సూర్యాపేట అభివృద్ధిని ఆమె ప్రశంసించారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. కాగా, 2020లో గల్వాన్ లోయలో చైనాతో జరిగిన ఘర్షణలో
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కీలక పరిణామం
పోటీలో అమరవీరుడు సంతోశ్ బాబు తల్లి
సూర్యపేట 44వ వార్డు అభ్యర్థిగా బరిలోకి
ఎశీశ్రీశీఅవశ్రీ ఝత్‌శీంష్త్ర ఝఎబం ఎశీష్ట్రవతీ ఝఅయిబశ్రీఝ
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కల్నల్ సంతోష్ బాబు తల్లి మంజుల(ఫోటోలు- ఝఝఝఎ ంవశ్రీబస్త్రబ)
తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే నామినేషన్ల పర్వం పూర్తయింది. ఎన్నికలు జరగనున్న 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు కలిపి మొత్తం 28,456 నామినేషన్లు దాఖలయ్యాయి. మొదటి రెండు రోజుల్లో 9,276 నామినేషన్లు సమర్పించారు. చివరి రోజైన శుక్రవారం (జనవరి 30) 19,180 దాఖలు కావడం గమనార్హం. అయితే అమరవీరుడు మేజర్ సంతోశ్ బాబు తల్లి కూడా తెలంగాణ మున్సిపల్ బరిలో దిగుతున్నారు. ఈ మేరకు సూర్యాపేట మున్సిపాలిటీ 44వ వార్డు అభ్యర్థిగా బికుమళ్ల మంజుల ఉపేందర్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి చేసిన కేసీఆర్ పాలన తీరు బాగుందన్నారు. అంతేకాకుండా గత పదేళ్లలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి నాయకత్వంలో సూర్యాపేటలో ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి జరిగిందని ప్రశంసించారు. ఆలాంటి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు మంజుల మీడియాకు వెల్లడించారు.తూర్పు లడఖ్‌లోని గల్వాన్ లోయలో 2020 జూన్ 15న చైనా బలగాలతో జరిగిన ఘర్షణలో భారత సైన్యానికి చెందిన కల్నల్ సంతోశ్ బాబు అమరవీరుడయ్యారు. ఈయనతో సహా 20 మంది సైనికులు వీర మరణం పొందారు. గల్వాన్ ప్రాంతంలో '16 బిహార్' రెజిమెంట్ కల్నల్ సంతోశ్ బాబు కమాండింగ్ అధికారి (సీవో)గా ఉన్నారు. దాదాపు నెల రోజులు జరిగనఉద్రిక్త పరిస్థితుల వల్ల రెండు దేశాలూ పోటాపోటీగా అక్కడికి బలగాలను మోహరించారు. అక్కడ వేడిని చల్లార్చేందుకు ఇరు దేశాల లెఫ్టినెంట్ జనరల్ స్థాయి సైనికాధికారుల మధ్య చర్చలు జరిగాయి. ఒప్పందం ప్రకారం రెండు దేశాలు తమ సరిహద్దుల నుంచి అదనపు బలగాలను వెనక్కి తరలించాల్సి ఉంది.కానీ చైనా సైనికులు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసినట్లే చేసి.. మళ్లీ శిబిరాలు ఏర్పాటు చేసింది. కానీ ఒప్పందం ప్రకారం వాటిని తొలగించాలని '16 బిహార్' దళం వెళ్లింది. అయినా చైనా దళాలు వినిపించుకోలేదు. ఈ విషయం సంతోష్ బాబుకు బిహార్ దళం చెప్పింది.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక







# గ్రామాల అభివృద్దే నా లక్ష్యం: ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

**నల్లగొండ దేవరకొండ టౌన్**
దేవరకొండ మండలంలోని కట్టకొమ్ము తండాలో యం.జి.యాన్.ఆర్.ఈ.జీ.యాస్ నిధులు 10. 00 లక్షల రూపాయల వ్యయంతో నూతన నిర్మించనున్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు. మహిళల సాధికారతకు, వారి స్వయం ఉపాధి మరియు సమూహ బలోపేతానికి ఈ భవనం ఒక మైలురాయిగా నిలుస్తుంది.ఇందిరమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న మా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మరింత బలాన్నిచ్చేలా ఇలాంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తోంది.గ్రామీణాభివృద్ధిలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేసే దిశగా ఇది ఒక కీలక అడుగు.అసాధ్యం అన్నది సాధ్యం చేసి చూపడమే మా ప్రభుత్వ లక్ష్యం. పేద, మధ్యతరగతి మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఎంతటి భారాన్నైనా మోసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.తొలి ఏడాదిలోనే లక్ష్యాన్ని మించి రూ. 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశాం. రుణాలతో పాటు శిక్షణ అందించి, మహిళలను చిన్న--మధ్య తరహా పరిశ్రమల వైపు నడిపిస్తూ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం.క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సుల లీజులు, పెట్రోల్ బంకుల యాజమాన్యం మహిళా సంఘాలకే అప్పగించాం.ఇందిరా మహిళా డెయిరీలో మహిళలే వాటాదారులు. పాలు నుంచి అనుబంధ ఉత్పత్తుల వరకు అన్ని కార్యకలాపాలు మహిళల చేతులలోనే.మహిళల ఆత్మగౌరవం, ఆర్థిక బలం, సమాన అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, సర్పంచుల సంఘం ఫోరం మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్,నేనావత్ కవిత లచ్చిరామ్ నాయక్, డిప్యూటీ లక్ష్మి గోవింద్, రవీందర్ నాయక్,నాయకులు శివయ్య రఘుపతి,శంకర్, హుస్సేన్, తహసీల్దార్ మధుసూదన్ , విజయ లక్ష్మి గ్రామ నాయకులు పాల్గొన్నారు.





## మున్సిపల్ బరిలోకి యువతేజం

### - గెలుపే లక్ష్యంగా..ప్రజల్లోకి



**దేవరకొండ...టౌన్** దేవరకొండ పట్టణం 5వ,వార్డులో ప్రచారం ప్రారంభించిన కౌన్సిలర్ షాలేహ.షఫీ తెలిసిన వాళ్ళని కలుస్తూ సమస్యలు తెలుసుకుంటూ ముందుకు షఫీ...మాట్లాడుతూ.. మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ నుంచి 5వ,వార్డుకు నామినేషన్ వేశామన్నారు ఒకవేళ పార్టీ బి ఫామ్ ఇవ్వనిచో రెబల్ గా ఉంటున్నామని యువతే లక్ష్యంగా యువతకు ఎలా ఉండాలో అలానే ఉండి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు నియోజకవర్గంలో 5వ.వార్డు ప్రజలకు నా వంతు కృషి చేస్తూ అన్ని వేళలో నీటి సరఫరా సమస్య రోడ్లు విషయంలో అధికారులతో మాట్లాడి ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుంటమని అలాగే రాబోయే రోజుల్లో నా వార్డు పట్టణంలోనే మోడల్ గా నిలుపుతానన్నారు అనంతరం మిత్రుడైన రఘు వరప్రసాద్ మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ అందరికీ పలకరిస్తూ అందరి దృష్టి లో మేమే గెలవాలని అంటున్నారని అన్నారుఅభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీపడబోమని మేము గెలిస్తే అందరికీ అందుబాటులో ఉంటామన్నారు అలాగే ప్రజలు కూడా అభివృద్ధి బాగుంటుందని అంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో షఫీ.. తో పాటు రఘు వరప్రసాద్ పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల రంగంలోకి యువత:- నేనావత్ కిషన్ నాయక్



**దేవరకొండ** మున్సిపాలిటీ 8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా నేనావత్ నగేష్ నాయక్.నేడు దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ తరపున నేనావత్ నగేష్ నాయక్ గారు అత్యంత ఉత్సాహంగా తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ అవకాశం ఇచ్చిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ, నల్గొండ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అభివృద్ధి ధ్యేయంగా 8వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.పార్టీ నినాదం: కారు గుర్తుకే మన ఓటు – అభివృద్ధి వైపే మన బాట అంటూ కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు మీ నమ్మకమే నా బలం. 8వ వార్డు సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను. కారు గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను అని ప్రజలనుద్దేశించి చెప్పారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ర్యకర్తలపాల్గొన్నారు

# విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు








**దేవరకొండ.** పీఏ పల్లి మండలంలోని ఎల్లాపురం (పెద్దగట్టు) గ్రామంలో రెండు,కోట్ల 50లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన 33/11ఖ౦ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారిని ధన్యవాదములు తెలిపిన గ్రామస్తులు.ఈ సబ్‌స్టేషన్ ప్రారంభం కావడంతో పిఎ పల్లి పెద్దగట్టు పరిసర గ్రామాలకు స్థిరమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా లభిస్తుంది. వ్యవసాయం, గృహోపయోగం, చిన్నపాటి పరిశ్రమలు అన్నీ దీనివల్ల లాభపడతాయి. విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది శాశ్వత పరిష్కారం కానుందని అన్నారురైతులు భూగర్భ జలాలను సాగు కోసం సులభంగా వినియోగించుకునేలా, విద్యార్థులు అడ్డంకులు లేకుండా చదువుకునేలా, గ్రామాలు అభివృద్ధి దిశగా వేగంగా పయనించేలా ఈ సబ్‌స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారుఈ కార్యక్రమంలో విద్యుత్ బాలస్వామి, బాల్య, సైదులు,కాంట్రాక్షన్ దీప్తి, దేవుజీ నాయక్, సర్పంచ్ రమావత్ పద్మ నారాయణ నాయక్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# మా..బాధను అర్థం చేసుకోండి సారు

**- బాణాలకుంట తండా వసూలు వినతి**





**దేవరకొండ** : గౌరవనీయులైన దేవరకొండ శాసనసభ్యులు శ్రీ బాలు నాయక్ గారికి,విషయం: పెద్ద గుమ్మడం గ్రామ పంచాయతీ పరిధిలోని బాణాలకుంట తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మాయొక్క విన్నపంమేము పెద్ద గుమ్మడం గ్రామ పంచాయతీ పరిధిలోని బాణాలకుంట తండా నివాసులము. మా తండా అభివృద్ధి మరియు పరిపాలన సౌలభ్యం దృష్ట్యా ఈ క్రింది అంశాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాముదూర భారం: ప్రస్తుతం మా తండా పెద్ద గుమ్మడం పంచాయతీ పరిధిలో ఉండటం వల్ల, చిన్న పనికైనా మేము ఆరు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల సమయం, డబ్బు వృథా అవుతున్నాయి.జనాభా ప్రాతిపదిక: మా తండాలో తగినంత జనాభా మరియు ఓటర్ల సంఖ్య ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మా తండాను ప్రత్యేక పంచాయతీగా ప్రకటించడానికి అన్ని అర్హతలు ఉన్నాయి.అభివృద్ధి ఆటంకాలు: ప్రత్యేక పంచాయతీగా లేకపోవడం వల్ల నిధుల కేటాయింపులో, అంతర్గత రోడ్ల నిర్మాణంలో మరియు డ్రైనేజీ వంటి కనీస వసతుల కల్పనలో మా తండా వెనుకబడి ఉంది.పాలనా సౌలభ్యం: బాణాలకుంట తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తిస్తే, మాకు స్థానికంగానే పాలన అందుబాటులోకి వస్తుంది. తద్వారా మా తండా మరింత అభివృద్ధి చెందుతుందని మేము నమ్ముతున్నాము.కావున, ప్రజా సమస్యలను ఎప్పుడూ ముందుండి పరిష్కరించే మీరు, పెద్ద మనసుతో మా విన్నపాన్ని పరిశీలించి, బాణాలకుంట తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులకు సిఫార్సు చేయాలని కోరుతున్నాము.ధన్యవాదాల తో..ఇట్లు,బాణాలకుంట ండా గ్రామ ప్రజలు

# మున్సిపల్ బరిలోకి యువతేజం

**దేవరకొండ...టౌన్**

లక్ష్యంగా..ప్రజల్లోకిదేవరకొడ పట్టణం 5వ,వార్డు నామినేషన్ వేసిన షాలేహ,షఫీ

షఫీ...మాట్లాడుతూ.. మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ నుంచి 5వ,వార్డుకు నామినేషన్ వేశామన్నారు ఒకవేళ పార్టీ బి ఫామ్ ఇవ్వనిచో రెబల్ గా ఉంటున్నామని యువతే లక్ష్యంగా యువతకు ఎలా ఉండాలో అలానే ఉండి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు నియోజకవర్గంలో 5వ.వార్డు ప్రజలకు నా వంతు కృషి చేస్తూ అన్ని వేళలో విద్య వైద్యం విషయంలో అధికారులతో కొట్లాడి ప్రజలకు



న్యాయం చేసే విధంగా ముందుంటమని అలాగే రాబోయే రోజుల్లో నా వార్డు పట్టణంలోనే మోడల్ గా నిలుపుతానన్నారు అనంతరం మిత్రుడైన రఘు వరప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీపడబోమని మేము గెలిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ రోడ్లు డ్రైనేజీ సి సీ రోడ్లు మురికి లేకుండా చూస్తానన్నారు అలాగే ప్రజలు కూడా అభివృద్ధి బాగుంటుందని అంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో షఫీ.. తో పాటు రఘు వరప్రసాద్ పాల్గొన్నారు

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కీలక పరిణామం..
# పోటీలో అమరవీరుడు కల్నల్ సంతోష్ బాబు తల్లి..

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే నామినేషన్ల పర్వం పూర్తయింది. ఎన్నికలు జరగనున్న 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు కలిపి మొత్తం 28,456 నామినేషన్లు దాఖలయ్యాయి. మొదటి రెండు రోజుల్లో 9,276 నామినేషన్లు సమర్పించారు. చివరి రోజైన శుక్రవారం (జనవరి 30) 19,180 దాఖలు కావడం గమనార్హం. అయితే అమరవీరుడు మేజర్ సంతోశ్ బాబు తల్లి కూడా తెలంగాణ మున్సిపల్ బరిలో దిగుతున్నారు. ఈ మేరకు సూర్యాపేట మున్సిపాలిటీ 44వ వార్డు అభ్యర్థిగా బికుమళ్ల మంజుల ఉపేందర్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా మంజుల మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి చేసిన కేసీఆర్ పాలన తీరు బాగుందన్నారు. అంతేకాకుండా గత పదేళ్లలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి నాయకత్వంలో సూర్యాపేటలో ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి జరిగిందని ప్రశంసించారు. ఆలాంటి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు మంజుల మీడియాకు వెల్లడించారు.తూర్పు లడఖ్‌లోని గల్వాన్ లోయలో 2020 జూన్ 15న చైనా బలగాలతో జరిగిన ఘర్షణలో భారత సైన్యానికి చెందిన కల్నల్ సంతోశ్ బాబు అమరవీరుడయ్యారు. ఈయనతో సహా 20 మంది సైనికులు వీర మరణం పొందారు. గల్వాన్ ప్రాంతంలో ‘16 బిహార్’ రెజిమెంట్ కల్నల్ సంతోశ్ బాబు కమాండింగ్ అధికారి (సీవో)గా ఉన్నారు. దాదాపు నెల రోజులు జరిగనఉద్రిక్త పరిస్థితుల వల్ల రెండు దేశాలూ పోటాపోటీగా అక్కడికి బలగాలను మోహరించారు. అక్కడ వేడిని చల్లార్చేందుకు ఇరు దేశాల లెఫ్టినెంట్ జనరల్ స్థాయి సైనికాధికారుల మధ్య చర్చలు జరిగాయి. ఒప్పందం ప్రకారం రెండు దేశాలు తమ సరిహద్దుల నుంచి అదనపు బలగాలను వెనక్కి తరలించాల్సి ఉంది.కానీ చైనా సైనికులు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసినట్లే చేసి.. మళ్లీ శిబిరాలు ఏర్పాటు చేసింది. కానీ ఒప్పందం ప్రకారం వాటిని తొలగించాలని ‘16 బిహార్’ దళం వెళ్లింది. అయినా చైనా దళాలు వినిపించుకోలేదు. ఈ విషయం సంతోష్ బాబుకు బిహార్ దళం చెప్పింది. దీంతో సంతోశ్ బాబు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో చైనా సైనికులతో జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడ్డ సంతోశ్ బాబు చనిపోయారు. కాగా, సంతోశ్ బాబు నేతృత్వంలోని కేవలం 100 మంది సైనికులు.. చైనాకు చెందిన దాదాపు 300 మంది సైనికులపై విరుచుకుపడ్డారు. పోరులో పైచేయి సాధించి డ్రాగన్ తోకముడిచేలా చేశారు. చివరి శ్వాస వరకు సంతోశ్ బాబు భరతమాతకు చేసిన సేవను ‘మహావీరచక్ర’తో సత్కరించింది కేంద్ర ప్రభుత్వం.

## వరంగల్



### శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరము ప్రతిష్టాపన చర్చ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ధ్వజమెత్తిన సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనసేన పార్టీ ఇంచార్జ్ కోర్ర చందు నాయక్




**నల్లగొండ దేవరకొండ** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరము మద్దిమడుగు ప్రాంతంలో ప్రతిష్ట చేయకూడదు హైదరాబాద్లో సేవాలాల్ మహారాజ్ మందిరము ఏర్పాటు చెయ్యాలని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్టిల గిరిజన లంబాడి ఆల్ సంఘాల నాయకుల లంబాడ రాజకీయ నాయకులు ప్రొఫెసర్లు అండ్ మేధావులు పాల్గొన్నారు అనంతరం సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర చందు నాయక్ మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ మందిరము మద్దిమడుగు నల్లమల అడవి ప్రాంతంలో మందిరము ఏర్పాటు చేసి యావత్ లంబాడి జాతికి అవమానిస్తున్నారని అన్నారు వెంటనే ఈ విషయం చొరవ తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం మార్చుకోవాల్సిందిగా హెచ్చరించారు లేనియెడల అన్ని బంజారా సంఘాలు ఏకమై అడ్డుకుంటామని వినకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కి వ్యతిరేకంగా మా లంబాడా బిడ్డలు పని చేస్తారని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడా జాతికి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం నడుస్తుందని తెలియజేస్తూ సేవాలాల్ జయంతి సెలవు దినం ప్రకటించడంలో శూన్యం గిరిజన లంబాడి ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వడంలో శూన్యం మీరిచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా మాటలతోటే పబ్బం గడుపుతున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై కోర్ర చందు నాయక్ ధ్వజం ఎత్తారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కోర్ర మోతిలాల్ నాయక్.. సేవాలాల్ బంజారా సంఘం మహిళా అధ్యక్షురాలు సక్రి బాయి, సరిత బాయి. సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు అభిరామ్ నాయక్. మాజీ మంత్రివర్యులు ఏఐబిఎస్ఎస్ మాజీ జాతీయ అధ్యక్షులు అమర్ సింగ్ తిలావత్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నంగార బేరి లంబాడి హక్కుల పోరాట సమితి గణేష్ నాయక్, ఓయూ జేఏసీ సంపత్ నాయక్, ఓయు జెఎసి రవి నాయక్, సేవాలాల్ సేన రాంబాబు నాయక్, సేవాలాల్ సేన హుస్సేన్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వెంకట్ బంజారా, అదిలాబాద్ భరత్ చౌహన్, గిరిజన సంఘాల జేఏసీ అశోక్, లంబాడి హక్కుల పోరాట సమితి పుట్టంగండి శ్రీనివాస్ నాయక్, బంజారా విద్యార్థి సేన బాలు నాయక్, గిరిజన సంఘం శ్రీరామ్ నాయక్ ధర్మానాయక్ , లంబాడీల ఐక్యవేదిక బాలు నాయక్, గిరిజన శక్తి నరేష్ నాయక్, ఓయూ జేఏసీ నెహ్రూ నాయక్, వివిధ సంఘ నాయకులు మరియు జాతి పెద్దలు పాల్గొనడం జరిగింది.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక




## నాగర్‌కర్నూల్



# అక్రమ సంబంధానికి భార్య మమత బలి

**- నాంపల్లి మండలం కేతపల్లి గ్రామంలో దారుణం.**





**నల్గొండ జిల్లా :** అక్రమ సంబంధంతో పెట్రోల్ పోసి ప్రియుడు భార్య మమతను తగలబెట్టిన ప్రియురాలు వివరాల్లోకి వెళితే కుందేలు నగేష్ యాదవ్ మీసాల సుజాత ఇద్దరు అక్రమ సంబంధం కొనసాగిస్తున్నారు అక్కడితో ఆగకుండా సుజాత వాళ్ళ చెల్లి తో కూడా నాగేష్ అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తూ ఉండడంతో ఆగ్రహించిన సుజాత ఇద్దరిలో ఒకరిని పెళ్లి చేసుకొని



ఒత్తిడి పెంచింది చేసేది ఏమీలేక మీకు నాకు సంబంధం ఎలాంటి సంబంధం లేదని తెగేసి చెప్పిన నగేష్ ఆ కోపంతో నగేష్ ఇంటికి వెళ్లి ప్రియుడి భార్య మమత మరియు బాలుడుపైన (పాలిస్తున్నా) సమయంలో వెనక నుండి వెళ్లి పెట్రోల్ మీద పోసి అంటించిన సుజాత దీంతో మమత పూర్తిగా కాలిపోయింది బాబు ను దూరంగా పడేయడం తో సగం కాలి చావు బతుకుల మధ్య 6నెలల బాబు...పోరాడుతున్నాడు అక్క చెల్లెలు పరారీలో ఉన్నట్టు తెలుస్తుంది

# 40 ఏళ్ల నిజాయితీకి పదవి విరమణ

**తెలకపల్లి తహసీల్దార్ జాకీర్ ఆలీకి పదవీ విరమణ సన్మాన మహోత్సవం**











**తెలకపల్లి :**భవిష్యత్తు ప్రజాపాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :మండల కేంద్రంలో ఏడాదిన్నర పాటు తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ జాకీర్ అలీ కి పదవి కాలం ముగుస్తుండడంతో ఆయనకు శనివారం రోజు కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో 24 ఏప్రిల్ 1986 నుండి జనవరి 2026 వరకు దాదాపు నలభై సంవత్సరాలకు పైగా అచంచలమైన నిబద్ధతతో, అప్రతిహతమైన విధేయతతో, నిజాయితీనే మార్గంగా, సేవనే ధ్యేయంగా చేసుకొని ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన అత్యంత గౌరవనీయులైన జాకీర్ అలీ గారు జూనియర్ అసిస్టెంట్ గా సేవా ప్రస్థానాన్ని ప్రారంభించి, సీనియర్ అసిస్టెంట్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, నాయబ్ తహసిల్దార్, సూపరింటెండెంట్, తహసిల్దార్ వంటి బాధ్యతాయుతమైన హోదాల్లో సుదీర్ఘకాలం అత్యంత సమర్థవంతంగా సేవలిందించి, చివరగా తహసిల్దార్ తెల్కపల్లి మండలం, నాగర్కర్నూల్ జిల్లాలో మీ సేవా జీవితానికి గౌరవప్రద ˊమైన ముగింపును పలుకుతున్నారు. 40 ఏళ్ల పాటు తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారు, ప్రజా రైతు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ రైతుల గుండెల్లో మహానుభావుడుగా నిలిచాడు ప్రస్తుత సమాజంలో తహసీల్దార్ అంటే కోట్లకు పడగలెత్తుతున్నారు కానీ జాకీర్ ఆలీ కోట్ల కన్నా విలువైన ప్రజల మనసులో నిలిచిపోయారు, ఈ కార్యక్రమానికి హాజరైన నాగర్కర్నూల్ కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ తెలకపల్లి ఎమ్మార్వో గా పని చేసిన దినాలలో ఏ ఒక్కరోజు కూడా తన మీద మాకు ఫిర్యాదు రాలేదని నిజాయితీ అంటే జాకిర్ ఆలీ అని జాకీర్ ఆలీ అంటేనే నిజాయితీ అని ప్రశంసించారు, తర్వాత తన జీవితం ఆరోగ్యంగా ఉండాలని తన కుటుంబంతో సంతోషంగా శేష జీవితాన్ని గడపాలని చెప్పారు,తెలకపల్లి మండల కేంద్రంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో జాకీరాలికి తమ సిబ్బంది పూల వర్షంతో స్టేజి పైకి ఆహ్వానం పలికారు, అనంతరం తాసిల్దార్ కార్యాలయం లోపలి నుండి పూలు వేస్తూ వీడ్కోలు పలికారు, జాకీర్ ఆలీ వెళుతుంటే అందరూ బాధతో వీడ్కోలు పలికారు, జాకిర్ ఆలీ 40 ఏళ్ల పాటు ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చింది అన్నారు,మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ అమరేందర్, ఆర్డీవో, తెలకపల్లి ఎస్సై తెలకపల్లి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వివిధ మండలాల తహసీల్దార్ నయా తహసిల్దార్ ఆ రై లు గ్రామ ప్రజలు ఆయా గ్రామాల రైతులు హాజరయ్యారు,

# మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్య వ్యవస్థ బలోపేతానికి అధిక ప్రాధాన్యతనిచ్చాం : జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్య వ్యవస్థ బలోపేతానికి అధిక ప్రాధాన్యతనిచ్చాం : జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**

**హైదరాబాద్, జనవరి 31, 2026:**
తమ పాలకవర్గ ఐదేళ్ల పాలనా కాలంలో గ్రేటర్ హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్య వ్యవస్థ బలోపేతానికి అధిక ప్రాధాన్యతచ్చామనీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు.
శనివారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన
జిహెచ్ఎంసి 10వ ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో మేయర్ బడ్జెట్ ప్రవేశ పెట్టే ముందు ప్రసంగించారు.మేయర్ గా 5 ఏండ్ల తన ప్రస్థానాన్ని గద్వాల్ విజయలక్ష్మి గుర్తు చేసుకున్నారు.
మేయర్ గా పదవీ బాధ్యతల స్వీకరణలో సహకరించిన
డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్ లు,
కమిషనర్ ఆర్ వి కర్ణన్, పూర్వ కమిషనర్ లకు, మేయర్ గా అవకాశం ఇచ్చిన నగర ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.
మేయర్ పదవీకాలం తోపాటు మా కార్పొరేటర్ల పదవీకాల ప్రస్థానం వచ్చే నెల ఫిబ్రవరి 10వ తేదీతో ముగియనుందన్నారు.
గత ఐదు ఏండ్ల పాలకవర్గ పాలన కాలం విజయవంతంగా పూర్తయ్యింది అంటే దానికి కౌన్సిల్ సభ్యులుగా మీరు ఇచ్చిన మార్గదర్శనం, సూచనలు, విమర్శలు కూడా నాకు బలాన్నిచ్చాయి.
వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, కార్పొరేటర్లు , పారిశుద్ధ్య కార్మికులు ఎండా వానా చూడకుండా, పగలు రాత్రి తేడా లేకుండా నగర అభివృద్ధి కోసం చేసిన మీ సేవలు ఎప్పటికీ మర్చిపోలేనన్నారు.
ఘన వ్యర్థాల నిర్వహణ ,రోడ్ల అభివృద్ధి, జంక్షన్ ల అభివృద్ధి ,పౌర సేవల డిజిటలైజేషన్, ప్రజారోగ్య కార్యక్రమాలు వంటి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నాం. ఇవన్నీ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఒక్క లక్ష్యంతోనే చేపట్టాం.ఈ కృషికి గుర్తింపుగా, జిహెచ్ఎంసి జాతీయ స్థాయిలో అనేక అవార్డులు, ప్రశంసలు, గుర్తింపులు పొందడం మనందరికీ గర్వకారణం. ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన సేవలు అందించడంలో మనం సాధించిన పురోగతి, రాబోయే తంలకు బలమైన పునాది అవుతుందని నాకు పూర్తి విశ్వాసం ఉంది.పదవి ముగిసినా, హైదరాబాద్ పట్ల నా ప్రేమ, నా బాధ్యత, నిబద్ధతత ఎప్పటికీ తగ్గదు.
భవిష్యత్తులో కూడా హైదరాబాద్ నగరం మరింత అభివృద్ధి చెందాలి, ప్రజలకు మరింత మెరుగైన జీవన ప్రమాణాలు అందాలి అన్నది నా ఆకాంక్ష.ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన ప్రతి జుఞ–శీటటఋ–ఎఋశీ సభ్యులకి, ప్రతి కార్పొరేటర్‌కు, కమిషనర్ గారికి, ప్రతి అధికారి, ప్రతి సిబ్బందికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.
చివరిగా, నాకు ఈ గొప్ప బాధ్యతను అప్పగించిన నగర ప్రజలకు నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మీ విశ్వాసమే నా బలంగా నిలిచింది. ఈ ప్రయాణంలో తప్పులు జరిగి ఉండవచ్చు, లోపాలు కనిపించి ఉండవచ్చు. కానీ ఒక విషయం మాత్రం గర్వంగా చెప్పగలను -- మనమంతా కలిసి ఈ నగరాన్ని మరింత మెరుగైన దిశలో ముందుకు నడిపాము.మేయర్ పదవి ముగిసినా, ఈ నగరంపై నా ప్రేమ, బాధ్యత మాత్రం ఎప్పటికీ కొనసాగుతాయి.....అంటూ మేయర్ తన ప్రసంగాన్ని ముగించారు.చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి గారి అకాల మరణంపట్ల కౌన్సిల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.
మేయర్ కౌన్సిల్ సభ్యులు వారికి నివాళులర్పించారు వారితో ఉన్న అనుబంధాన్ని కౌన్సిల్ సభ్యులు గుర్తు చేసుకున్నారు.
డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.... తన ఐదేళ్ల పదవి కాలంసంతృప్తి మిగిల్చిందన్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన కమిషనర్లకు ,అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు అందరి సమిష్టి కృషి ఫలితంగానే గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పథకాలను ,విజయవంతంగా అమలు చేయగలిగామని తెలిపారు. కమిషనర్ల దూరదృష్టి, వేగవంతమైన నిర్ణయాలు, సమన్వయం వల్ల అనేక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకు సాగమన్నారు.అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కృషి చేయాలని ఆమె కోరారు.కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ.గత బడ్జెట్ తో పోల్చుకుంటే2026--2027 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ తయారీలో అనేక సవాళ్లు ఎదురయ్యాయనీ తెలిపారు. 27 పురపాలికలు జీహెచ్ఎంసీ లో విలీనం తర్వాత వాటి లయబిలిటీ, అస్సెట్ ను లెక్కించామని చెప్పారు. ప్రాపర్టీ టాక్స్ అసెస్మెంట్, కలెక్షన్ ను ఎండ్ టు ఎండ్ పూర్తిగా ఆన్లైన్ చేశాం. కొత్తగా విలీన పురపాలికల్లో కూడా ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు. ప్రజా అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఇలా అన్ని అంశాలను పరిగణలోనికి తీసుకుని బడ్జెట్ ను రూపొందించామని